క్లుప్తంగా

11న బెంగళూరులో ఎమ్మార్పీఎస్ జాతీయ సభ

పాలకొల్లు సెంట్రల్: జనవరి 11న బెంగళూరులో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ సభను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లాల కన్వీనర్ పసుపులేటి చినబాబు కోరారు. సోమవారం స్థానిక బెత్లహంపేటలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ మంద కృష్ణ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు నాగరాజు ఆదేశాలతో నూతన కమిటీలు బలోపేతం చేస్తున్నామన్నారు. నూతనంగా ఎంపికైన కమిటీల సభ్యులందరూ బెంగుళూరులో నిర్వహించనున్న జాతీయ సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొండేటి వరదరాజు, చుట్టుగుల్ల ఉజ్వల్, ఖండవల్లి లీలాప్రసాద్, మాదాసు రెవిన్, రామాంజుల స్వరూప్, సనమండ నవీన్, కె అఖిల్. పి. అవినాష్, పి చందు, వై సాత్విక్, పి ప్రసాద్, యు శేఖర్‌బాబు, పి బోసు, కె రాదాకృష్ణ, బాలం నతానియేలు, పి సన్నీ, పి సుమంత్ పాల్గొన్నారు.

ఉన్నత ప్రమాణాలతో విద్యనందించడమే లక్ష్యం

పోడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఈఓ ప్రేమజ్యోతి అన్నారు. పోడూరు కల్నల్ డీఎస్‌రాజు జెడ్పీహైస్కూల్లో సోమవారం మండలంలోని ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. పాఠశాలల సమగ్ర సమాచారాన్ని పూర్తి చేసే విధానంపై ఎంఈఓ ప్రేమజ్యోతి హెచ్‌ఎంలకు వివరించారు. ఈ సమావేశంలో రీసోర్స్ పర్సన్ ఎం.నాగేశ్వరరావు, హెచ్‌ఎం జనార్థనరాజు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

పుష్పరాజ్‌కు ఫెలోషిప్ అవార్డు

పెనుగొండ: మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ ఏలూరు గౌతమ బుద్ద ప్రచార ట్రస్ట్ అందిస్తున్న అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. పుష్పరాజ్ సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో లో ట్రస్ట్ నిర్వాహకులు ఇస్సాకు, పాదర్ బాలా చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పరాజ్‌ను సోమవారం పలువురు మాలమహానాడు నాయకులు అభినందనలు తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి స్థానిక రామచంద్రా గార్డెన్స్ అధినేత పి రామచంద్రరాజు సోమవారం రూ. 25,116 ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌కు అందజేశారు. దాతను ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ మెండెం స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన వాహనాల వేలం

నరసాపురం రూరల్: నరసాపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో లిక్కర్ కేసుల్లో పట్టుబడ్డ మూడు వాహనాలను సోమవారం వేలంద్వారా విక్రయించినట్లు రూరల్ ఎస్సై ప్రియకుమార్ తెలిపారు. వీటిలో రెండు ఏక్టివా స్కూటర్లు, ఒక బైక్ ఉన్నాయన్నారు. రూ.42 వేలకు వాహనాలను విక్రయించామన్నారు. నిబంధనల మేరకు వేలం నిర్వహించామని ఎస్సై తెలిపారు.

నేడు మద్యం కేసుల్లో వాహనాల వేలం

యలమంచిలి: మద్యం కేసుల్లో సీజ్ చేసిన నాలుగు మోటార్ సైకిళ్లను మంగళవారం ఉదయం 10 గంటలకు యలమంచిలి పోలీస్ స్టేషన్ వద్ద వేలం వేస్తున్నట్లు ఎస్సై జాజుల విజయ్ నాగప్రసాద్ తెలిపారు. హీరో హోండా గ్లామర్, స్పెండర్, హోండా యాక్టివా, మాస్ట్రో బైక్‌లకు వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆసక్తి కలవారు వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

మొగల్తూరు: కోడి పందేలు నిర్వహించుకునేందుకు అనుమతులు లేవని కాదని నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జి అనితకుమారి హెచ్చరించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా పోలీసులు, సచివాలయ ఉద్యోగుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సంక్రాంతి పండుగ పేరుతో గ్రామాల్లో కోడి పందేలు, గుండాటలు, పేకాటలు నిర్వహించుకునేందుకు అనుమతులు లేవన్నారు. గ్రామాల్లో కోడి పందేలు నిర్వహించుకునేందుకు బరులు ఏర్పాటు చేస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని మహిళా పోలీసులను ఆదేశించారు. ఇప్పటికే కోడి కత్తులు కట్టే వారిపై, కోడి పందేల నిర్వాహకులపై బైండోవర్ నమోదు చేశామన్నారు. యువత సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ఈసమావేశంలో ఎంపీడీవో ఆర్‌సీ ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

పెనుగొండ: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సంప్రదాయ క్రీడల్లో పాల్గొనాలని పెనుగొండ సీఐ జీవీవీ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొడమంచిలిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులు కోడి పందేలు, జూదాల వైపు దృష్టి పెట్టకూడదన్నారు. ఎస్సై ప్రసాద్, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, నల్లూరి చందు, హెచ్‌ఎం దొమ్మేటి రాంబాబు, పీడీ చిరంజీవి, స్కూలు కమిటీ చైర్మన్ బొరుసు రాంబాబు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్ర ఓ చరిత్ర

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు


పెనుమంత్ర ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు పౌష్టికాహారం, బ్రెడ్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర చరిత్రలో సువర్ణ ధ్యాయంగా నిలిచిపోయిందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం నాటికి ప్రజా సంకల్ప యాత్ర నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా తూర్పుపాలెంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి, కేక్ కట్ చేశారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల సమస్యలు స్వయంగా చూసి సీఎం జగన్, వాటి పరిష్కారానికి నవరత్నాలు రూపొందించి అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీన్నీ అమలు చేసి సంక్షేమంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. జిల్లాలోనూ ప్రజా సంకల్ప యాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి వెళ్లిన సమస్యలను పరిష్కరించి చెరగని ముద్ర వేసారన్నారు. ఈ కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుమంత్ర జెడ్పీటీసీ కర్రి గౌరి సుభాషిణి, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఆచంట వేమవరం సర్పంచ్ జక్కంశెట్టి చంటి, మార్టేరు సర్పంచ్ మట్టా కుమారి, పార్టీ నాయకులు బ్రహ్మారెడ్డి, కుసుమే రాంబాబు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్రతో ప్రజలకు అండ

పెనుగొండ: ప్రజా సంకల్ప యాత్ర నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పెనుగొండ కళాశాల కూడలి వద్ద సోమవారం డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు సంబరాలు చేసారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వరరెడ్డి, ఎంపీటీసీలు తాడి సుబ్బిరెడ్డి, రెడ్డి గణేశ్వరరావు, పార్టీ నాయకులు పోడూరి రామయ్య, నల్లిమిల్లి బాబిరెడ్డి, చిన్నం రామిరెడ్డి, నేలపూడి లక్ష్మణరావు, తిక్కరెడ్డి పవన్, పలివెల శ్రీను, గుడాల దుర్గారావు, కాసాని శ్రీను, మేడపాటి వీర్రెడ్డి, ఆకిశెట్టి చంటి, వెలగల శ్రీనివాస రెడ్డి, పిల్లి నాగన్న, యాళ్ల శ్రీను, ఆదిరెడ్డి సన్యాసిరావు, నూలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆచంటలో

చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ఘట్టానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఆచంట వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ ఛైర్మన్ చిల్లే లావణ్య, సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్, ఎంపీటీసీలు ఉల్లం జ్యోతి రామానుజం, తప్పెట్ల విజయకుమారి వెంకట్రావు, దేవస్థానం ఛైర్మన్‌లు నెక్కంటి రామలింగేశ్వరరావు, కుక్కల కిరణ్, పెచ్చెట్టి సత్యనారాయణ, గొడవర్తి చంద్రశేఖర్, గొడవర్తి కృష్ణ, గురుజుకోట శ్రీనివాస్, షేక్ కాశీం, ఆనంద్, పూసపాటి కృష్ణ, బొక్కా రామకృష్ణ, కేతా రామారావు పాల్గొన్నారు.

పేద ప్రజల హృదయాల్లో జగనన్నకు సుస్థిరస్థానం

పెనుమంత్ర: పేద ప్రజల గుండెల్లో జగనన్న సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని పెనుమంత్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పూర్తిచేసి 4 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మార్టేరులో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిర్ల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. సర్పంచ్ మట్టాకుమారి, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, కర్రి అనురాధజోగిరెడ్డి, మట్టారాము, సత్తి సుబ్బారెడ్డి, సత్తి చంద్రారెడ్డి, బ్రహ్మేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహార పంపిణీ

పెనుమంత్ర: నాలుగేళ్ల క్రితం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేసి, అనంతరం అధికారం చేపట్టి సంక్షేమ పాలనతో ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారని పెనుమంత్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు) అన్నారు. సంకల్పయాత్ర పూర్తిచేసి నేటికి నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం పెనుమంత్రలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేకు కట్ చేసారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు ప్రొటీన్ పౌడర్ డబ్బాలు, బ్రెడ్ ప్యాకెట్లను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ముఖ్య అతిథిగా వాసురెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, మండల ఉపాధ్యక్షుడు వాసంశెట్టి కిరణ్, పెనుమంత్ర గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి, దాట్ల చంటిరాజు, నల్లమిల్లి రామిరెడ్డి, టీవీజీకే రెడ్డి, జంపన శ్రీనివాసరాజు, నల్లమిల్లి గోపిరెడ్డి పాల్గొన్నారు.


మార్టేరు వైఎస్సార్ సెంటర్‌లో కేకు కట్‌చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి


ఆచంటలో కేక్ కట్‌చేస్తున్న పార్టీ శ్రేణులు


పెనుగొండలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రజల పక్షాన నిలబడిన ఏకైక నేత సీఎం జగన్


పాలకొల్లులో కేక్ కట్ చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్

పాలకొల్లు అర్బన్: ప్రజల పక్షాన నిలబడి సంక్షేమ పాలన అందించిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పూర్తి చేసి నాలుగేళ్లయిన సందర్భంగా వైసీపీ ఇన్‌చార్జ్, జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ ఆదేశాల మేరకు పాలకొల్లు వైసీపీ కార్యాలయంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆనందప్రకాష్ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, ఎం మైఖేల్‌రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, కనకదుర్గమ్మ దేవస్థానం చైర్మన్ కావలి శ్రీనివాసరావు, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చినిమిల్లి గణపతిరావు, పార్టీ నాయకులు పార్శి వెంకటరత్నం, శీలం సూరిబాబు, గుమ్మాపు సూర్యవరప్రసాద్, శంకరాపు శ్రీను, గుండుబోయిన నాగేశ్వరరావు, బండి రమేష్, కుంచిలపల్లి వినిస్టన్‌బాబు పాల్గొన్నారు.

ఆర్టీసీ డీఎంకు సత్కారం

పాలకొల్లు సెంట్రల్: సేవ చేయాలనే తపన చిన్ననాటి నుంచి పెంపొందించుకోవాలని నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాలులో హరివిల్లు ఆధ్వర్యంలో అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తి సుబ్బన్న రెడ్డి, వేగేశ్న వెంకటతిరుపతి రాజును సత్కరించారు. వంగా నరసింహరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కె.వి.ఎస్.ఎల్ నరసింహరాజు, భీమవరం ఆర్టీసీ డిపో మేనేజర్ వి నరసింహమూర్తి, డాక్టర్ ముచ్చర్ల సంజయ్, హరివిల్లు నిర్వాహకులు ఎల్‌బీకే మూర్తిరాజు, చేగొండి రంగారావు, శివాల రామారావు, బందెల భాస్కరరావు, రాయి సూరిబాబు, టి చలపతిరావు, పెన్మెత్స జగపతి రాజు, రాజా తాతయ్య, వ్యోమగామి దంగేటి జాహ్నవి పాల్గొన్నారు.

గృహనిర్మాణం వేగవంతం చేయాలి

పెనుగొండ: ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరావు(పెద్ద) అన్నారు. సోమవారం పెనుగొండలోని మునమర్రు రోడ్డులో మూడో ఆప్షన్‌లో భాగంగా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. జెడ్పీటీసీ పోడూరి గోవర్ధన మాట్లాడుతూ పేదవారి ఇంటి నిర్మాణానికి మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు అందిస్తున్న సహకారంతో లబ్ధిదారులు సొంతింటి కలను నెరవేర్చుకోవాలన్నారు. ఎంపీడీవో డీబీఆర్ కృష్ణంరాజు, హౌసింగ్ ఏఈ బి లక్ష్మణ్ పాల్గొన్నారు.

విద్యా, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యత

పాలకొల్లు అర్బన్: విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత నిచ్చి ప్రోత్సహిస్తున్నారని హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు అన్నారు. పాలకొల్లు రూరల్ నాగరాజుపేటలోని హెబ్రోన్ ఛారిటీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెబ్రోన్ ఎయిడెడ్ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను సోమవారం పెద్దిరాజు చేతుల మీదుగా అందజేసి మాట్లాడారు. హెబ్రోన్ ఛారిటీస్ డైరెక్టర్ జల్లి సాగర్ ప్రకాశం, హెచ్‌ఎం బీబీ నాగేశ్వరరావు, సిబ్బంది సీహెచ్ నాగేశ్వరరావు, వడలి రాజబాబు, ఆర్ మేరి, ఎం అశోక్, కె జయబాబు, సీహెచ్ లలిత, మమత, జి రాజబాబు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

యలమంచిలి: మేడపాడులో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజలను మభ్య పెట్టేందుకు చంద్రబాబు యత్నాలు

- మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు
- ఆచంట వేమవరంలో గడపగడపకూ మన ప్రభుత్వం


ఆచంట వేమవరంలో పథకాల లబ్ధిదారులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: పేద ప్రజలను మరోసారి మోసం చేయడానికి చంద్రబాబు కుటిల యత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం ఆచంట మండలం ఆచంట వేమవరంలో గడపగడపకూ మన ప్రభుత్వంలో పాల్గొని లబ్ధిదారులకు అందిన సంక్షేమాన్ని వివరించారు. ఎపుడూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 10 శాతం కూడా అమలు చేయని చంద్రబాబు, నేడు నవరత్నాలకన్నా అధికంగా సంక్షేమాన్ని అమలు చేస్తానని మభ్యపెడుతున్నారన్నారు. నిన్న మొన్నటి వరకూ నవరత్నాలపై విమర్శలు చేసిన చంద్రబాబు, ఇపుడు యూటర్న్ తీసుకొని సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమాన్ని అమలు చేస్తానంటున్నారన్నారు. దీనికి దత్తపుత్రుడు పవన్ సైతం తోడై ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ, ఎక్కడా లేని విధంగా పేద ప్రజల సంక్షేమం కోసం రూ.1.96 లక్షల కోట్లు ఖర్చు చేసారన్నారు. ప్రతి ఇంటికీ, ప్రతి మహిళకు లబ్ధి చేకూరే విధంగా సీఎం జగన్ పథకాలను అమలు చేసారన్నారు. మ్యానిఫెస్టోలో 98 శాతంకు పైగా హామీలు అమలు చేసి సీఎం జగన్ నిబద్ధతను చాటుకున్నారన్నారు. పేద ప్రజల ఆశీర్వచనాలే సీఎం జగన్‌కు అండగా నిలుస్తాయన్నారు. ప్రజలందరూ మరోసారి సీఎం జగన్‌కు అండగా నిలిచి, మరింత సంక్షేమాన్ని అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ ఛైర్మన్ చిల్లే లావణ్య, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఆచంట వేమవరం సర్పంచ్ జక్కంశెట్టి చంటి, సొసైటీ అధ్యక్షుడు వీరా వీరభద్రం, వీవర్స్ కార్పొరేషన్ డైరక్టరు అందే నాగ బసవన్న, ఉప సర్పంచ్ కొండేటి సురేష్ బాబు, పార్టీ నాయకులు పోశెట్టి లీలా సుబ్బారావు, కొవ్వల సురేష్, కట్టా సత్యవతి, వైట్ల రాంబాబు, కొడమంచిలి రాజు, రుద్రాక్షల సత్యనారాయణ, గెద్దాడ వరలక్ష్మీ, చదలవాడ సామ్యూల్, సదమళ్ల తాతాబ్బాయి, బళ్లారి సాగేశ్వరరావు, వేమవరపు గంగులు పాల్గొన్నారు.

అదనపు ఆదాయ వనరులపై దృష్టి సారించాలి

యలమంచిలి: రైతులు సంప్రదాయ వ్యవసాయంతోపాటు అదనపు ఆదాయ వనరులపై దృష్టి సారించాలని ఎంపీపీ రావూరి వెంకటరమణ కోరారు. అడవిపాలెంలో వైఎస్సార్ క్రాంతి పథం (వైకేపీ) ద్వారా సోమవారం లబ్ధిదారులకు గొర్రె పిల్లల యూనిట్‌లను ఆమె పంపిణీ చేశారు. వైకేపీ ఏపీఎం మళ్ల సోని మాట్లాడుతూ ఓసీ, బీసీలకు స్త్రీ నిధి ద్వారా ఒక రూపాయి వడ్డీకి రూ.50 వేలు రుణం మంజూరు చేసి యూనిట్ (84 కిలోలు) గొర్రెలు ఇస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉన్నతి పథకంలో రూ.42 వేలు వడ్డీ లేని రుణానికి యూనిట్ గొర్రెలు అందజేస్తామన్నారు. యలమంచిలి మండలానికి 11 యూనిట్లు మంజూరైనట్లు ఆమె వివరించారు. ఆసక్తి కలవారు యలమంచిలి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణలోని వైకేపీ కార్యాలయాన్ని పని వేళల్లో సంప్రదించాలని ఆమె కోరారు. కాజ తూర్పు సర్పంచ్ పాలంకి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, వినుకొండ చిన్న వెటర్నరీ వైద్యుడు పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, డాక్టర్ దొమ్మేటి మాధురి పాల్గొన్నారు.


అడవిపాలెంలో గొర్రె పిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ

క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం

పెనుగొండ: యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు, స్పోర్ట్స్ కోటాల్లో జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చునని, అంతర్జాతీయ క్రీడాకారుడు, నర్సాపురం ఆర్టీసీ డిపో మేనేజరు సత్తి సుబ్బన్ రెడ్డి అన్నారు. సోమవారం పెనుగొండ విశ్వతేజలో నెహ్రూ యువకేంద్రం యువజన వ్యవహారాలు, కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ, వారధి సోషల్ ఆర్గనైజేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేడు యువతలో నాయకత్వ లక్షణాలు, సమాజ అభివృద్ధి శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసరు వై జానకిరామ్ పాల్గొని అగ్ని ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవాలో అవగాహన కల్పించారు. జిల్లా యువ అధికారి దూలం కిషోర్, సెక్రటరీ కరస్పాండెంట్ ఎం నాగబాబు, వారధి సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కామాక్షీ రవి, కార్యదర్శి కడలి సత్యనారాయణ యోగా గురువు దంపనబోయిన మోహనకృష్ణ, నెహ్రూ యువకేంద్ర వలంటీర్లు పాల్గొన్నారు.


పెనుగొండలో అంతర్జాతీయ క్రీడాకారుడు సుబ్బన్ రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు


పోడూరులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు

పోడూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో జెడ్పీటీసీ పెద్దిరాజు మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సూచించిన రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారానికి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, జెడ్పీఛైర్మన్, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కవురు శ్రీనివాస్ సహకారంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారాల్లో ప్రభుత్వాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంగా పని చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ సుమంగళి సాగర్ మాట్లాడుతూ అర్హులందరికీ పథకాలు అందేలా అందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు మాట్లాడుతూ పోడూరుమీదుగా ఆర్టీసీ బస్సు నడిపేందుకు చర్యలు తీసకోవాలని కోరారు. పోడూరు ఎంపీటీసీ-3 పోడూరి నాగరాజారావు అడిగిన ప్రశ్నకు తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు స్పందిస్తూ రైతులకు పాస్‌పుస్తకాలు త్వరితగతిన అందిస్తామ న్నారు. ఆర్‌అండ్‌బీ డీఈ మూర్తి మాట్లాడుతూ లంకలకోడేరు-కొమ్ముచిక్కాల, పాలకొల్లు-మార్టేరు తదితర ప్రధాన రహదారుల మరమ్మతులు చేపట్టాలన్నారు. సమావేశంలో ఆచంట ఏఎంసీ ఛైర్మన్ చిల్లే లావణ్య, ఎంపీడీఓ ఎం.బలరామరాజు, వైస్ ఎంపీపీలు ఇందుకూరి సీతారామరాజు, గుబ్బల సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ జి.సునీల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జన సైనికులను తాకట్టుపెడుతున్న పవన్


సమావేశంలో మాట్లాడుతున్న తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: 2014 ఎన్నికల అనంతరం టీడీపీ నేతలు బహిరంగంగా చేసిన విమర్శలు, అవహేళనలు మర్చిపోయి మళ్లీ బాబుతో పవన్ కలయిక చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ విమర్శించారు. సోమవారం తాతాజీ తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నాడు ప్రజారాజ్యంలో ప్రభాకర్, మిత్రాలాంటి ఇద్దరు కోవర్టులను పెట్టిన చంద్రబాబు వారి ద్వారా ఎన్నికల సమయంలో వాళ్ల పార్టీ కార్యాలయంలోనే చిరంజీవిపైనే విమర్శలు చేయించిన విషయం మర్చిపోయారా అని పవన్‌ను ఉద్దేశించి అన్నారు. అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు వద్ద పవన్ కళ్యాణ్ మళ్లీ జనసైనికులను తాకట్టు పెడుతున్నారని అన్నారు. జనసైనికులు పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయాలనే సంకల్పంతో పనిచేస్తుంటే ఆయన మాత్రం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని సంకల్పిస్తున్నారన్నారు. పవన్ కల్యాణ్‌ను నమ్ముకున్న జనసైనికుల మనోభావాలను గుర్తించి బాబుతో దోస్తీపై ఆయన పునరాలోచన చేసుకోవాలన్నారు.

ప్రజలకు, పార్టీకి అండగా ముదునూరి


ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజుకు సైనికుడి ప్రతిమ అందజేస్తున్న దృశ్యం

నరసాపురం: ప్రజలకు, పార్టీకి అండగా ఉంటూ నరసాపురం నియోజకవర్గాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకులు చదలవాడ మెర్లిన్, బుడితి సుమన్, వల్లభూని శేఖర్ అన్నారు. ముదునూరి రాష్ట్రంలోనే మొదటిగా ప్రభుత్వం చేపట్టిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ముగించిన నేపథ్యంలో పార్టీ యువజన విభాగం నాయకులు ముదునూరిని కలిసి అభినందనలు చెప్పారు. సైనికుడి ప్రతిమను ముదునూరికి బహూకరించారు.

కేక్ కట్ చేసిన డ్వాక్రా ఈవోఏలు

నియోజకవర్గానికి చెందిన డ్వాక్రా గ్రూపుల ఈవోఏలు ముదునూరిని సోమవారం ఉదయం ఆయన కార్యాలయంలో కలిశారు. గడపగడపకు కార్యక్రమాన్ని నియోజకవర్గంలో పూర్తి చేసినందుకు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులను మరింత బలోపేతం చేయాలని సూచించారు.